సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

11 శనివారం, మే 2024 పేజీలు: 08


# ఈవీఎంలను టచ్ చేస్తే తాట తీస్తా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



కడప, మేజర్‌న్యూస్: ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడే వారిని వదిలిపెట్టబోమని వైఎస్సార్ జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హెచ్చరించారు. మే 13న పోలింగ్ రోజు అల్లర్లకు పాల్పడిన వారిని వెంటాడి కొట్టుకుంటూ తీసుకొస్తానని అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఏ చిన్న గ్రామంలో కూడా ఎన్నికల్లో ఆటంకాలు కల్గించిన, అధికారుల విధులకు అడ్డుతగినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఓటరు స్వేచ్ఛా వాతావరణంలో తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఈవీఎంలను టచ్ చేస్తే తాట తీస్తా. 20 రోజులు అదే పనిలో ఉంటా. కేసులతో పాటు జిల్లా బహిష్కరణకు కూడా వెనుకాడం. ఎన్నికల ప్రశాంత నిర్వహణకు అందరూ సహకరించాలి' అని ఎస్పీ సిద్దార్ద్ కౌశల్ పిలుపునిచ్చారు.

# ప్రచారమా...ప్రతాపమా...

**పుల్లంపేట ప్రచారంలో స్థానిక నాయకులు ఎక్కడ?**

**బయట వ్యక్తులతో ప్రచారం తో ఓట్లు రాలతాయా?**

**అసంతృప్తిలో పలువురు నాయకులు - మారనున్న సమీకరణాలు**

పుల్లంపేట, మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూటమి ప్రచారంలో పలు అసంతృప్తులు బయటపడుతున్నాయి. రోజు రోజుకు ఇంత వరకు పనిచేసిన వారికి కాకుండా కొత్త వారికి పెత్తనం ఇస్తుండడం ప్రధాన కారణమని పలువురు నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాడు పుల్లంపేటలో కూటమి నిర్వహించిన ప్రచార కార్యక్రమం స్థానిక నాయకులు లేకుండానే నిర్వహించారు. పుల్లంపేటలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఇతర గ్రామాల వ్యక్తులు, ఇతర ప్రాంతాల వ్యక్తులు ప్రచారం నిర్వహించడం, స్థానిక నాయకులు అసంతృప్తితో పాల్గొనక పోవడం చూస్తుంటే పోలింగ్ దగ్గర పడే కొద్ది కూటమిలో లుకలుకలు బయటపడుతున్నాయి. పుల్లంపేట మండల కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాన్ని భారీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసిన తూతూ మంత్రంగానే ప్రచారం సాగిందని పలు విమర్శలు వస్తున్నాయి. ఎందుకు ప్రధాన కారణం చాలామంది నాయకులు కార్యకర్తలు అసంతృప్తిగా ఉండడం, తమకు సరైన ప్రాధాన్యత లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నడం, ఇన్నాళ్లు కానరాని నాయకులు ఇప్పుడు పెత్తనం చేస్తుండడంతో అసంతృప్తి బయటపడుతుంది. మరి రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూటమికి అనుకూల పవనాలు ఉన్న సమయంలో చేతులారా సమన్వయ లోపంతో అవకాశాలు చేజార్చుకుంటున్నారని, ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంపకాలు పూర్తి చేసి హ్యాపీగా పోలింగు సిద్ధమవుతుంటే, కూటమి నాయకు లు మాత్రం ఇంకా అసంతృప్తితో కార్యక్రమాలకు దూరమవుతుండడంతో రేపు పోలింగ్లో ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయో అర్థం కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

8లో

# వెంటిలేటర్ పై కోడూరు వైసిపి



**నియోజకవర్గంలో కూటమి జోరు**

**జనసేన అభ్యర్థి గెలుపు ఖాయం**

**అంటున్న రాజకీయ విశ్లేషకులు.**

రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో వైసిపి వెంటిలేటర్ పై నడుస్తోంది. కూటమి జోరు పెరిగింది. కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపుకు డోకా లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 1983 నుంచి 1999 వరకు రైల్వే కోడూరు నియోజకవర్గం లో టిడిపి హవా నడిచింది. 2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరముట్ల శ్రీనివాసులు విజయం సాధించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్సీపీని స్థాపించడం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతు పలకడంతో 2012లో రైల్వేకోడూరులో ఉప ఎన్నికలు జరిగాయి. అప్పుడు కొరముట్ల శ్రీనివాసులు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. 2014, 2019 కొరముట్ల విజయం సాధించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కొరముట్లకు ఆశించినంత గెలుపు అవకాశాలు లేవని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కూటమి బలపరిచిన అభ్యర్థి అరవ శ్రీధర్ దూకుడు పెంచడంతో కోడూరు నియోజకవర్గంలో వైసిపి విజయ అవకాశాలు సన్నగిల్లాయి. 1983లో టిడిపికి ఉన్న జనాదరణ నేడు రైల్వేకోడూరులో జనసేనకు లభిస్తోంది. టిడిపి ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జనసేన టిడిపి శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా దద్దరిల్లేలా ప్రచారాలు సాగిస్తున్నారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసిమెలసి పనిచేయడంతో జనసేన పార్టీ అభ్యర్థికి విజయ అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదని రాజకీయ విశ్లేషకులు గట్టిగా చెబుతున్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాలను కూటమి కలుపుకుని పోవడం విజయానికి నాంది పలుకుతోంది. టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు విధివిధానాలు బిజెపి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లారు. దీంతో కూటమి విజయం తథ్యమని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఎప్పుడూ లేనివిధంగా యువతలో ప్రచార జోష్ పెరిగింది. రూపానంద రెడ్డి కుమారుడు సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో యువతను ఆకట్టుకుని ఐదు మండలాల్లో ప్రచారానికి దింపారు. దీంతో యువత పూర్తిగా కూటమి అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేస్తున్నారు. సీనియర్ నాయకులు కార్యకర్తలు ముమ్మరంగా గ్రామాల్లో తిరుగుతున్నారు టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి, బత్యాల చంగల్ రాయలు కూటమి అభ్యర్థి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారాలు చేస్తున్నారు. నాయకులందరూ కలిసి సమిష్టిగా పనిచేయడంతో రైల్వేకోడూరు జనసేన పార్టీ అభ్యర్థి గెలుపుకు డోకా లేదని కూటమి వర్గాలు చెబుతున్నాయి.

# జెసిరెడ్డి ప్రచారంతో పసుపుమయమైన వీధులు...

**ఒక అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా.. దాసరిపల్లి జయచంద్ర రెడ్డి...**

ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండల కేంద్రంలో శుక్రవారం తంబళ్లపల్లె నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పిటిఎం రోడ్డు నుండి మదనపల్లి రోడ్డు పెట్రోల్ బంక్ వరకు నియోజకవర్గంలోని టిడిపి,జనసేన, బిజెపి నాయకులు అట్టహాసంగా కనివిని ఎరుగని రీతిలో వేలాదిమందితో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు షో నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున నాయకులు వేలాదిగా తరలి రావడంతో ములకలచెరువు పసుపు మయమై జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎన్ డి ఏ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు సిలిండర్ల ఉచితం, ప్రతి మహిళకు నెలకు 1500, తల్లికి వందనం లో ప్రతి బిడ్డకు ఏడాదికి 15000,వడ్డీ లేని10 లక్షల రుణాలు, మెగా డీఎస్సీ, నిరుద్యోగులకు 3000 భృతి, రైతుకు 20 వేల పెట్టుబడి సాయం, బీసీ రక్షణ చట్టం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కార్పొరేషన్ల కొనసాగింపుతో వారికి రుణ సౌకర్యం తో పాటు చేతివృత్తుల వారికి పరికరాలు అందివ్వడం,

6లో



# టిడిపి నాయకురాలి పై మున్సిపల్ చైర్మన్ దాడి

**కౌన్సిలర్ తో పాటు రౌడీ మూకలు ఇంటిలో దూరి దాడులు**

**మా కుటుంబానికి రక్షణ కల్పించండి - దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి**

**బాధితురాలు నసీబ్ జాన్ పోలీసులకు విజ్ఞప్తి**



రాయచోటి, మేజర్‌న్యూస్ : రాయచోటి పట్టణం కొత్తపల్లెకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకురాలు నసీబ్ జాన్ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కౌన్సిలర్ హారూన్, మరికొంతమంది దాడి చేసి గాయపరచిన సంఘటన మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు కొత్తపల్లె పారమండపం వీధిలో చోటు చేసుకుంది. బాధితురాలు నసీబ్ జాన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వైసిపి కౌన్సిలర్ హరూన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, మరికొంత మంది 6వ వార్డులో ప్రచారం నిర్వహిస్తూ దబ్బులు పంపిణీ చేస్తున్నారని, ఈ క్రమంలో మా ఇంటిలోకి కౌన్సిలర్ హరూన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, జాఫర్, చాను అతని అనుచరులు వచ్చి ఈ కొత్తపల్లెలో

6లో

# కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం



బద్వేల్ మేజర్ న్యూస్ :బద్వేల్ లో పూసలవాడ, శివానగర్, ఫాతిమా నగర్, ఆంజనేయ నగర్, గౌరీ శంకర్‌నగర్, మార్తోమ నగర్ నందు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతిని పార్లమెం ట్ అభ్యర్థి శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు పగ్గాల నరసింహ కార్యకర్తలు నాయకులు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్కు కాంగ్రెస్తోనే ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు గ్యారెంటీతో సాధ్యమవుతుందని, మహాలక్ష్మి పథకం కింద సంవత్సరమునకు లక్ష రూపాయలు ప్రతి నెల మహిళలకు నేరుగా వారి అకౌంట్లోనే 8333 రూపాయలను జమ చేయబడుతుందని రైతులకు పెట్టుబడి ధర మీద 50శాతం లాభంతో మద్దతు ధర ప్రకటించడంతో పాటు రెండు లక్షల వరకు రుణమాఫీ అవుతుందని ప్రచారం నిర్వహించారు.

# వికలాంగుల సంక్షేమ సారథిని భారీ మెజార్టీతో గెలిపించండి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికలలో జగనన్నను అధికారంలోకి తెచ్చేందుకు దివ్యంగులందరూ జగనన్న సైనికులుగా, స్టార్ క్యాంపైనర్లుగా పని చేయాలని కడప ఎంపీ వికలాంగుల ఆశాజ్యోతి వైయస్ అవినాష్ రెడ్డికి సంపూర్ణ మద్దతు అందించి భారీ మెజార్టీతో గెలిపించాలని వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కదిరి ఇంతియాజ్ విజ్ఞప్తి చేశారు. స్థానిక పాతబస్టాండ్ దగ్గర ఉన్న వైఎస్సార్సీపీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఇంతియాజ్ మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చిన అనంతరం 2024 నాటికి 66 లక్షల మందికి పైగా పెన్షన్లు పెంచి దాదాపు 23 వేల కోట్లకు పైగా వివిధ రకాల సామాజిక భద్రత పింఛన్లకు నిధులు ఖర్చు చేస్తున్నారంటే సంక్షేమ రాజ్యం ఏ ప్రభుత్వంలో ఉందో నిర్ణయించుకోవాలని, ఈ అంశంపై బహిరంగ చర్చకు తాముసిద్ధమని సవాల్ విసిరారు. అవినాష్ రెడ్డి జిల్లాలోని వికలాంగు లలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయస్సు, విద్యా ర్హత లు, వైకల్యశాతం అర్హతలులేని దివ్యాంగులకు తానేస్వయంగా కొని 74 త్రిచక్రస్కూటీలను, 50 కి పైగా బ్యాటరీ త్రీవీలర్లను దాదాపు కోటి రూపాయల పైగా సొంత డబ్బును ఖర్చుపెట్టి అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి వికలాంగుల విభాగం పులివెందుల నియోజకవర్గ నాయకులు లింగాల నాగేశ్వరరెడ్డి, చాగలేటి భాస్కర్, కృష్ణంగారిపల్లె బ్రహ్మ నంద రెడ్డి, ఇప్పట్ల సాయికుమార్, నాగరాజు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

## సీఐలు శంకర్ రెడ్డి, బాల మద్దిలేటి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఈనెల 13వ తేదీన సార్వ త్రిక ఎన్నికలు జరగబోతున్న నేప థ్యంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటన జరగ కుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా పులివెందుల పట్టణంలో పోలీస్ కవాతు నిర్వహించారు. శుక్రవారం పులివెందుల పట్టణంలో సీఐలు శంకర్ రెడ్డి, బాల మద్దిలేటి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసుల కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల సీఐలు శంకర్ రెడ్డి, బాల మద్దిలేటి, మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, దానికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సై అరుణ్ రెడ్డి పులివెందుల తాలూకా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సన్నిబోయిన సుబ్బరాయుడు గుజరాత్ యాదవ్ అనుచరవర్గంతో టిడిపిలో చేరిక



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధి లోని ఐదవ వార్డ్ వైకాపా బూత్ కన్వీనర్ సన్నిబోయిన సుబ్బరాయుడు యాదవ్ గుజరాత్ యాదవ్ తన అను చర వర్గంతో వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు వైకాపాకు కంచుకోటగా ఉన్న ఎగువ దిగువ బ్రాహ్మణ విధులు వాకా వీధి దూల వీధి అబ్బరాతి వీధిలలో ఉన్న వైకాపా కార్యకర్తలంతా శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ విజయమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం లోనే బీసీలకు పెద్దపీట వేసిందని బీసీల అభివృద్ధి కొరకు తెలుగుదేశం ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని అన్నారు ఈసారి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీలకు బద్వేల్ ప్రాంతంలో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు టీడీపీ పార్టీలోకి వైసీపీ నుంచి భారీగా చేరడం పార్టీకి శుభసూచకమని ఆమె తెలియజేశారు బద్వేల్ అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న కమలం గుర్తుకు ఓటు వేసి పార్లమెంటు అభ్యర్థి భూపేష్ రెడ్డి సైకిల్ గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సింగసాని గురురాజా కొంకల రామకృష్ణ జట్టిబోయిన సింగరయ్య యాదవ్ కటికం సుబ్బారెడ్డి సింగసాని రమణ గణమంతు రాజేష్ ప్రశాంత్ దూల సుబ్రహ్మణ్యం యాదవ్ దూల రమణ దూల చిట్టిబాబు దూల రాజేష్ సన్నిబోయిన బ్రదర్స్ పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు : కాశీభట్ల



చెన్నూరు మేజర్ న్యూస్ : ఎన్నికలు దగ్గర పడటంతో టిడిపి అధినేత చంద్రబాబు ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇస్తారని వాటిని నమ్మి మోస పోవద్దని వైసిపి నాయకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని షుగర్ ఫ్యాక్టరీలో యువ నాయకులు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 75 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపి తీర్థం పుచ్చు కున్నాయి. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక నెరవేర్చకుండా ప్రజలను నిండా ముంచారని గుర్తు చేశారు.ఐదేళ్ల పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి వద్దే సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వాలంటీర్ వ్యవస్థ పై విష ప్రచారం చేసిన చంద్రబాబు పది వేలు ఇస్తాననడం సిగ్గుచేటన్నారు. రెండు ఓట్లలో ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డికి వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం టీడీపీకి చెందిన 75 కుటుంబాలను వైసీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి రఘు రామిరెడ్డి, నాయకులు శ్రీనివాసులు రెడ్డి,జనార్దన్ రెడ్డి, రాజేష్, మాధవ్ రెడ్డి, పి.కార్తీక్ రెడ్డి, పుత్తా ఎల్లారెడ్డి, పెదబుద్ది శివప్రసాద్, కరుణాకర్, సుబ్బారెడ్డి, రమణయ్య, వెంకట రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### సీఐ యుగంధర్



బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్‌లో శుక్రవారం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ సిఆర్‌పిఎఫ్ బృందాలతో కలిసి పట్టణంలోని పలు వీధులలో తిరిగి ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సిఐ యుగంధర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కు విని యోగించుకోవాలని ఎలాంటి అల్లర్లు చేసుకోకుండా తమ ఓటు హక్కును విని యోగించుకోవాలని తెలిపారు అల్లరి మూకలు ఎలాంటి అల్లర్లు సృష్టించిన ప్రజల ఓటు హక్కుకి భంగం కలిగించిన శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కార్యక్రమంలో సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

# జగన్ ఓటమితో వైసీపీ పతనం మొదలు

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల నియో జక వర్గం నుంచే సీఎం జగన్ పతనం మొదలవుతుంది. పులి వెందుల ప్రజలు మార్పును కోరుకుంటున్నారు సీఎం జగన్ ని ఓడించేందుకు పులి వెందుల ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. శుక్రవారం పులివెందుల మండలంలోని రాయలపురం, తుమ్మలపల్లి, రచ్చుమర్రి పల్లె గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అభ్యర్థులకు వస్తున్న జానాధరణ చూస్తే రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా పులి వెందుల ప్రాంత ప్రజలు వైసీపీ పార్టీని ఓడించేందుకు సంసిద్ధంగా ఉన్నారని వైసీపీ పతనం ఇక పులి వెందులలో జగన్ ఓటమి తో మొదలవుతుందని రాష్ట్ర ప్రజలు వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో పులివెందుల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆలయంలో మండల పూజలు

గాలివీడు మే10( మేజర్ న్యూస్): మండలకేంద్రం పెద్దూరు బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వేదపండితులు నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో మండల పూజలు నిర్వహించారు. శ్రీ గోదాదేవి మహాలక్ష్మీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మూల విరాట్ మూర్తులకు పంచామృతాభిషేకాలు నిర్వహించారు.అనంతరం గణపతి పూజ,వాస్తు పూజ,విశేష హోమాలు నిర్వహించారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.అధిక భక్తులకు దాత చీకటి రమేష్ బాబు సౌజన్యంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలను అందజేశారు.

# వీరబల్లి మైనారిటీ కుటుంబాలు నాయకులు వైసీపీలో చేరిక



వీరబల్లి మేజర్ న్యూస్ వీరబల్లి మండలంలో వంగిమళ్ళ గ్రామానికి చెందిన తాజుద్దీన్ వారి కుటుంబాలు (ఓదివీడు అన్సర్ బాషా-మాజీ ఎంపీటీసీ అల్లుడు)వీరబల్లిలో ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, రాజంపేట నాయకులు గాలివీటి. మదన్ రెడ్డి, సీనియర్ నాయకులు గాలివీటి. ధర్మా రెడ్డి సమక్షంలో వైసీపీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది.

## నేటి నుంచి 144 సెక్షన్ అమలు : సిఐ, ఎస్ఐ



కలసపాడు మేజర్ న్యూస్ : ఇటీవల జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు ఈ నెల13వ తేది నుండి జరుగనున్న ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేందుకు ప్రజలందరు సహకరించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు. కలసపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈనెల 11వ తేదీ సాయంత్రం నుండి 14 వ తేదీ ఉదయం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందనీ, గ్రామాలలోని ప్రజలు, కిరాణా దుకాణాలు, టీ బంకులు, పెట్రోల్ బంకులు, రచ్చబండలు, హోటల్లు తదితర ప్రజలు గూమి కుడే ఏ ప్రదేశం లోనైనా గుంపులుగా ఉన్న ఎడల వారిపై లాఠీచార్జి చేయ బడును వారిపై కేసు నమోదు చేయబడును. ప్రజలందరూ సహకరించాలనీ, నిబం ధనలను అనుసరించి నడుచుకోవాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపర మైన చర్యలూ తీసుకుంటామని అన్నారు.

# మేము ప్రజలను, పార్టీ కార్యకర్తలనే నమ్ముకున్నాం

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మేము కేవలం ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలను, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే తనను గెలిపిస్తారనే నమ్మకంతో వున్నానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వసంతపేటలోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే టిడిపి నాయకులు ఒకటయ్యారని తెలిపారు. వరదరాజులరెడ్డి చుట్టూ కౌరవ సైన్యం వున్నారని, చివరి వరకు ఆయనకు టికెట్ రాకూడదని వ్యతిరేకించిన వ్యక్తులు ప్రస్తుతం వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రచారం, మద్దతు తెలిపారని విమర్శిం చారు. తాను నియోజకవర్గ ప్రజలను, వైసీపీ కార్యకర్తలను నమ్ముకొని ముందుకెళ్తున్నానని స్పష్టం చేశారు. తన అభివృద్ధిని, జగన్ సంక్షేమ పాలన చూసి ఓట్లు వేసి తనను తిరిగి గెలిపిస్తే ప్రొద్దుటూరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని వివరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాచమల్లు కిరణ్‌కుమార్ రెడ్డి, యువ నాయకులు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!

కడప, మే 10 : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 927 ఫిర్యాదులు అందగా.. 915 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగు తోంది. అందులో భాగంగా.. 10-05-2024 (శుక్రవారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 927 ఫిర్యాదులు అందగా.. 915 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 12 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. సి.విజిల్ ద్వారా మొత్తం 583 కేసులు నమోదు కాగా అందులో 368 నిజనిర్ధారణ కాగా, 214 నిరాధారమైనవిగా గుర్తించడమైనది.

ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (10-05-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.4,01,77,215 ల మేర నగదు, రూ.7,77,20,444 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 1,316 ఎఫ్.ఐ.ఆర్. కేసులు నమోదయ్యాయి

# వైసీపీని మళ్ళీ ఆదరించండి

## వైసిపి అభ్యర్థి రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చిన వైసీపీని తిరిగి ఆదరించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని దొరసానిపల్లెలో సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, మునివార ఆధ్వర్యంలో మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గత ప్రభుత్వాలకు, వైసీపీ పాలనకు వత్యాసాన్ని గమనించాలని తెలిపారు. కరోనా కష్టకాలంలో కనిపించని వరదరాజులరెడ్డి ప్రస్తుతం ఓట్ల సమయంలో ప్రజల ముందుకు వచ్చి ఓట్లడుగుతున్నారని, గతంలో ఆయన 25 సంవత్సరాలు ఎమ్మెల్యే గా వుండి అభివృద్ధి చేయని వ్యక్తి ప్రస్తుతం ఏ రకంగా అభివృద్ధి చేస్తారని విమర్శించారు. కావున ప్రజలు గమనించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, అవినాష్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ జేష్ఠాది శారద, వైసీపీ నాయకులు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి, మునివర, పాత కోట బల రామిరెడ్డి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తా

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తానని,ప్రజలు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే మల్లెల మేని ఫెస్టోను వంద శాతం అమలు చేసి తీరుతానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పట్టణ పరిధిలో వివర్స్ కాలనీ, చికిలిగుట్ట, గౌతమి నగర్, రామారావు కాలనీ పరిసర ప్రాంతాలలో జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. వందలాదిమంది కార్య కర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రజలను కలుసుకొని మల్లెల మేని ఫెస్టో అంశాలను వివరిస్తూ ఒక అవకాశం ఇస్తే మార్పు చేసి చూపిస్తా నన్నా రు. స్థానికంగా తిష్ట వేసిన సమస్యలను ప్రజలను అడిగి తెలుసు కున్నారు. తనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని కోరారు. ఈ సందర్భంగా మల్లెల పవన్‌కుమార్ రెడ్డి మాట్లా డుతూ అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు, సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, చిత్తశుద్ధితో సేవలు అందిస్తాన న్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈవిషయంలో క్రమసంఖ్య 3 హస్తం గుర్తు బటను పై ఓటు వేసి, వేయించి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీపై శిక్షణ

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి సి.హరిప్రసాద్



మదనపల్లె,మేజర్ న్యూస్ : 13వ తేదీ సోమవారం జరుగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సిబ్బందికి సామాగ్రి పంపిణిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని మదనపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి సి.హరి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసీప్షన్ విధివిధానాలపై 164 మదనపల్లి నియోజకవర్గంలో సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు, విధులు గురించి శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. 12వ తేదిన పోలింగ్ సిబ్బంది సకాలంలో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి తరలి వెళ్లడానికి గాను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సామాగ్రిని పంపిణీ చేయాలని ఆర్.ఓ ఆదేశించారు.

# వైకాపాను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధం

## టిడిపి యువ నాయకుడు జునైద్ అక్బరీ వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మరో మూడు రోజులలో జరుగనున్న ఎన్నికల్లో అరాచక వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజ హాన్ బాషా తనయుడు, టిడిపి యువ నాయకుడు జునైద్ అక్బరీ పేర్కొన్నారు. శుక్రవారం రాగిమాను సర్కిల్,ఈశ్వరమ్మ కాలనీలలో ఆయన టిడిపి శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా పూల కుంట్ల హరిబాబు, పవర్ స్టార్ బాలు తదితరులు యువ నాయకుడికి అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జునైద్ అక్బరీ మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగ న్మోహన్ రెడ్డి ప్రజలకు చుక్కలు చూపించారన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, మరోవైపు అధిక చార్జీల పేరుతో సామాన్యుల నడ్డి విరిచారని విమర్శించారు. వైకాపా విధానాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందన్నారు.ఆ పార్టీ నాయకులు సహజ వనరులను యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నారని,యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేశారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకు సైకిల్ గుర్తుపై,ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి, అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాకినేని చంద్రశేఖర్,బీబీ సైదు, మంజునాథ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం



వీరబల్లి మేజర్ న్యూస్ రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం ఓదివేడు గ్రామంలో రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోద రుడు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై మా అన్న రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకి రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఇచ్చి జరగబోయే ఎన్నికలలో ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారిని ప్రసాద్ బాబు కోరారు.

# శక్తి స్వధార్ షెడ్ హెూమ్, స్వదార్ గృహాలను తనిఖీ చేసిన జడ్జి

మైదుకూరు మేజర్ న్యూస్ : ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు "మైదుకూరులో గల శక్తి స్వధార్ షెడ్ హెూమ్ ను మరియు రాయచోటిలో వున్న స్వదార్ గృహమును" విజిట్ చేయడం జరిగినది. స్వదార్ గృహాలలో ఉన్న వారితో మాట్లాడడం జరిగినది, వారి జీవన స్థితిగతులు, ఆహారం, మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని వ్యక్తపరచవచ్చును అన్నారు, రిజిస్టర్ లను, పరిసరాలను పరిశీలించడం జరిగినది, గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకురావచ్చును అన్నారు. కార్యక్రమంలో స్వదర్ గృహాల నిర్వాహకులు స్వదర్ గృహాలలో వున్న వారు పాల్గొన్నారు.



# మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాన మోదీదే

## మందరం రాచపల్లి ఆత్మీయ సమావేశంలో మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి

రాజంపేట మేజర్ న్యూస్ : చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేనని మాజీ సీఎం రాజంపేట పార్లమెంటు భాజపా అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాజంపేట మండలం మందరం రాచపల్లి గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన పోవాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దోపిడీ రౌడీ రాజ్యం వచ్చిందని, సామాన్యులు ఎవరు జీవించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ల్యాండ్ సాండ్ వైన్ మైను పేరుతో దందాలు నిర్వహిస్తూ లక్షల కోట్ల రూపాయలను దోచుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ల్యాండ్ టైటిలింగ్ పేరుతో ప్రజల భూములను ఆస్తులను ఇళ్లను దోచుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. పాలన పై అవగాహన లేక తన ఇష్టానుసారంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి బటన్ నొక్కుతూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ధ్వజమెత్తారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ వీటిని అన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీలో గెలిపించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని, నరేంద్ర మోడీని మరొకసారి ప్రధానమంత్రిని చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం మండలం రాచపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు, బీజేపీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాను వేసి సాధారణంగా పార్టీలోకి కిరణ్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా భాజపా అధ్యక్షులు సాయి లోకేష్, రాష్ట్ర నాయకులు నాగోతు




రమేష్ నాయుడు పోతుగుంట రమేష్ నాయుడు, పట్టు పోగులు ఆదినారాయణ, జనసేనపార్టీ పార్లమెంటు సమన్వయకర్త య ల్లటూరు శ్రీనివాసరాజు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాళ్లు పత్తిపాటి కుసుమకుమారి, మల్లెల శ్రీవాణి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సమన్వయకర్త పోలీ సుబ్బారెడ్డి, నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు, యెద్దల సుబ్బరాయుడు, టీ లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ ఎస్ వి రమణ,అద్దేపల్లి ప్రతాప్ రాజు, కొండూరు శరత్ కుమార్ రాజు, డాక్టర్ సుధాకర్, డాక్టర్ నవీన్, మైనార్టీ నాయకులు గుల్జార్ భాష కొండయ్య నాయుడు, భాజపా తీర్థం పుచ్చుకున్న యువకులు మురళి, వెంకట సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, లోకేష్ లతోపాటు రాచపల్లి గ్రామానికి చెందిన మహిళలు కూటమి పార్టీలోని నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ ప్లేయర్ గా ఉండాలనే నా తండ్రి వివేకా హత్య

## వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంలో వైసిపి సింగిల్ ప్లేయర్‌గా ఉండాలనే దురుద్దేశంతోనే వైయస్ వివేకానంద రెడ్డిని హత్య గావించారని తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ, తనకు తన కుటుంబానికి అలాగే వైయస్ షర్మిల కుటుంబానికి ముప్పు పొంచివుందని, అయినా న్యాయం కోసం ధైర్యంగా పోరాడుతున్నట్లు, తన తల్లి పసుపు కుంకుమలు తీసిన నిందితులను లింగాల మండల ప్రజలు ఎన్నడూ క్షమించరని, వారికి ఓట్లు వేయరని వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ వైయస్ సునీత ప్రొద్దుటూరు పట్టణంలోని కొవ్వూరు గ్రాండ్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికలకు మరో మూడు రోజులు ఉన్న నేపథ్యంలో వైసిపి ప్రశ్నలకు సందేహాలకు సమాధానమివ్వవలసిన బాధ్యత తనకు ఉందని, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికలలో కడప ఎంపీ స్థానం ప్రత్యేకమని ఇక్కడి ఎన్నిక న్యాయానికి నిందితులకు మధ్య జరుగుతున్న పోటీగా ఆమె అభివర్ణిస్తూ, తమది న్యాయపోరాటమని, ఈ పోరాటంలో ప్రజలే నిర్ణయేతలు అని ఆమె అన్నారు. రాష్ట్రంలోనే కాక భారతదేశ చూపు కడప పార్లమెంటు ఎన్నికల వైపు ఉందని, ఇలాంటి నేపథ్యంలో తన తండ్రి హత్య తర్వాత న్యాయపోరాటం చేస్తున్న తనకు, న్యాయాన్ని గెలిపించాల్సిన బాధ్యత ఇక్కడి ప్రజలకు ఉందని ఆమె అన్నారు. వైయస్ఆర్సీపీ కడప ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి నిర్దోషి అని జగన్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆమె తీవ్రంగా స్పందించారు. జగన్ న్యాయ నిర్మేతగా వ్యవహరిస్తున్నారని అందుకు సిబిఐ కోర్టులు ఉన్నాయని ఆమె హితువు పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ధర్మం వైపు నిలవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది అని, చెల్లెళ్లకు న్యాయం జరగాలని జగన్ ఏనాడు ఆలోచన చేయలేదని ఆమె అన్నారు. వివేక హత్య జరిగి ఐదు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటికీ నిందితులకు శిక్ష పడలేదని, ప్రజా శ్రేయస్సు కోరి రానున్న రోజుల్లో ఇలాంటి హత్యలు జరగకూడదనే ఆలోచనతో తాను చేస్తున్న ఈ న్యాయ పోరాటాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆమె కోరారు. గత కొద్దిరోజుల క్రితం వైయస్



జగన్మోహన్ రెడ్డి తాను సిబిఐ ని ప్రభావితం చేస్తున్నానని అనటం హాస్యాస్పదమని, సాధారణ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తాను ఏ విధంగా సిబిఐని ప్రోద్బలం చేయగలనని ఆమె ప్రశ్నించారు? న్యాయం కోసం చేస్తున్న ఈ పోరాటంలో తాను రాజకీయాలలోకి రావాలని ఏనాడు అనుకోలేదని, నిందితులను కాపాడాలని చూస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. పినతండ్రిలా కాకుండా ఒక సాధారణ వ్యక్తికి జరిగిన అన్యాయంగా మనిషిగా గుర్తించి వివేకా హత్యకు కారకులైన వారికి శిక్షపడేలా జగన్ ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని, పార్టీలకు అతీతంగా తాను న్యాయం కోసం చేపట్టిన ఈ పోరాటంలో విజయమ్మ కూడా తనకు ధైర్యం చెప్పి అండగా నిలిచిందని అన్నారు. వైయస్ షర్మిలను ఎంపీ చేయాలని తన తండ్రి వైయస్ వివేకానంద రెడ్డి కలలు కన్నారని, న్యాయం వైపు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ కడప ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన వైఎస్ షర్మిలను ఆదరించి ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఆర్ఐటి కళాశాలలో లో ఫేర్ వెల్ డే సంబరాలు

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక రూరల్ పరిధిలో సాయి రాజేశ్వరి ఇన్సట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజి వందు శుక్రవారము బి .టెక్ మరియు, డిప్లొమా ఫైనలియర్ విద్యార్థులకు జూనియర్స్ ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండు రంగన్ రవి తెలిపారు. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బి.టెక్ కోర్స్ తర్వాత ఉన్నత స్థాయి ఉద్యోగాలో స్థిరపడే తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలని, డిప్లొమా విద్యార్థులతో మాట్లాడుత్తూ బి .టెక్ లో జాయిన్ అయి ఉత్తమ ఫలితాలతో కోర్స్ పూర్తి చేసుకోవాలని అన్నారు. ఫైనలియరీ విద్యార్థులు మాట్లాడుమా తమకు ఉత్తమ విద్యను అందించిన అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు సీనియరు, జూవియన్లతో తమ అనుభూతులు పాలు పంచుకోని కేకలు కటచేసి నృత్యాలు, పాటలతో సంతోషాన్ని వ్యక్తపరచారు. ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమారొరెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి



విద్యార్థులకు ఫేర్‌వెల్‌డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వరరెడ్డి బి.ఏ. వేంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కొన్ని గంటల్లో ముగియనున్న ఎన్నికల ప్రచారం

## ఓట్ల వేటలో ప్రధాన రాజకీయ పార్టీలు



కలసపాడు మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక సమరం తుది దశకు చేరుకుంది. నేడు శనివారం ప్రచారం ముగియనుంది. ప్రజారానికి ఇంకా కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండటంతో అభ్యర్థులు 'సమయం లేదు మిత్రమా' అంటూ శ్రేణులను ఓటర్ల చెంతకు పరుగులు పెట్టిస్తున్నారు. పాంప్లెట్లు, న్యూస్ పేపర్లు,బ్రోచర్లు వంటి ప్రచారాలతో పాటు, సోషల్ మీడియా డిజిటల్ మీడియాని విస్తృతంగా ప్రచారానికి వినియోగిస్తున్నారు. డిజిటల్ స్క్రీన్ లతో వాహనాలు ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారు. ఐ వి ఆర్ ఎఫ్ కాల్స్ ద్వారా ప్రచారం చేస్తున్నారు. నాయకులు తమవంతు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఆఖరి ఓటును కూడా తమకే వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఇప్పటికే సేకరించిన నాయకులు వారిని రప్పించి ఓటు బలాన్ని పెంచుకోవాలని భావిస్తున్నారు. ఇప్పటికే గ్రామానికి ఇద్దరు చొప్పున బాధ్యులను నియమించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పడిన ఓట్ల ఆధారంగా, ఆయా ప్రాంతాలపై ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఓటర్లు ఎక్కడుంటే అక్కడికే వెళ్లి ఒక్కో ఓటరుకు ప్రత్యేకంగా సమయమిచ్చి తమవైపు తిప్పుకునే విధంగా చేయాలని గ్రామస్థాయి నేతలను ఆదేశిస్తున్నారు.

# నిర్భయంగా ఓటు హక్కు వినియోగమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్

## ట్రైనీ ఐపీఎస్ అధికారి ధీరేంద్ర వర్మ



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ :ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవడానికి ఫ్లాగ్ మార్చి నిర్వహించినట్లు ట్రైన్ ఐపీఎస్ అధికారి ధీరేంద్ర వర్మ తెలిపారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాలతో మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జి ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో మదనపల్లి డిఎస్పి కార్యాలయం నుంచి పురవీధులలో ట్రైనీ ఐపీఎస్ అధికారి ధీరేంద్ర వర్మ సహా మరో ఎనిమిది మంది ట్రైనీ ఐఏఎస్ అధికారులు, వన్ టౌన్, టూ టౌన్ తాలూకా, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కేంద్ర సాయుధ బలగాలైన ఎస్ ఎస్ బి సిబ్బంది ఆధ్వర్యంలో కేంద్ర పారా మిలటరీ బలగాలు పురవీధులలో కబాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ ఆఫీసర్స్ ధీరేంద్ర వర్మ, దివ్యనాష్, మహమ్మద్ ఈనాష్, అబ్దుల్ లతీఫ్, మిస్ గజల్ ప్రీత్, నిమల్ హాం, సాక్షి కుమారి, శృతి యారగట్టి, సుభంగి సుదర్శన్ కేకన్, అర్చనా మిట్టల్ మరియు వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వలి బాషు, టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి యువరాజు, తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్, శేఖర్ లు కబాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటర్లు తమకు నచ్చిన వ్యక్తికి ఓటును వేసి గెలిపించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభ పెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన పారా మిలటరీ బలగాలు ఓటర్లకు అండగా ఉండి వారి ఆట కట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలీస్ స్టేషన్లో సిబ్బంది పాల్గొన్నారు.

# మేము గెలిస్తే కొర్రపాడు రోడ్డు సుందరీకరిస్తాం

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ వైసీపీ ప్రభుత్వం గెలిచి, తాను గెలిస్తే కొర్రపాడు రోడ్డు సుందరీకరిస్తానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన స్థానిక వసంతపేటలోని వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మరో 2 రోజుల్లో ప్రజలు ఓట్లు వేయ నున్నారని, వేసే ముందు ఏ పార్టీ, నాయకుడు గెలిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందో చూసి ఓట్లేయాలని కోరారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, తనకు ప్రొద్దుటూరు ప్రజలు మరో అవకాశం ఇస్తే ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరో 6 నుండి 8 నెలల కాలంలో పూర్తి చేయడంతో పాటు ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు, పాలకేంద్రం పున: ప్రారంభానికి కృషి చేస్తానని, యువత కోసం స్టేడియం, కొర్రపాడు రోడ్డు ను 4 లైన్స్ రోడ్డుగా అభివృద్ధి, సుందరీకరణ, విశ్రాంత ఉద్యోగుల కోసం భవనం, అన్నమయ్య పేరుతో కళాకారుల కోసం భవనం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని వివరించారు. యువ నాయకులు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ టిడిపి వారు పదేపదే వైసీపీ పాలనలో అభివృద్ధి జరగలేదని చెబుతున్నారని, మనం ప్రస్తుతం వున్న స్థితి కన్నా మెరుగ్గా వుండటమే అభివృద్ధి అని గుర్తించాలన్నారు. ఏపీలో జిడిపి, తలసరి ఆదాయం పెరగడంతో పాటు, పారిశ్రామికీకరణ జరిగిందని, త్వరలో 4 పోర్టులు నిర్మాణం జరిగి ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని వివరించారు. జగన్ గత 5 సంవత్సరాలలో అభివృద్ధి కోసం పునాది వేశారని తెలిపారు. అనంతరం వైసీపీ నాయకులు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వరదరాజులరెడ్డి అభివృద్ధి నిరోధకుడని విమర్శించారు. గతంలో ఆయన 25 సంవత్సరాల పాటు ఎమ్మెల్యే గా వుండి ప్రొద్దుటూరు లో ఆయన పేరుతో గుర్తుండిపోయేలా చేసిన అభివృద్ధి శూన్య మన్నారు. జగన్ హయాంలో రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రొద్దుటూరు లో ఎమ్మెల్యే రాచమల్లు సారధ్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి తిరిగి ఫ్యాన్ గుర్తు కు ఓట్లు వేసి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా టీడీపీ కూటమి మ్యానిఫెస్టో



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే టీడీపీ కూటమి మ్యానిఫెస్టో రూపొందించడం జరిగిందని టీడీపీ కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్వగ్రామం సింహాద్రిపురం మండలం కసునూరు గ్రామంలో టీడీపి కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన సతీమణి మారెడ్డి లతారెడ్డి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురు ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి పులివెందుల ఎమ్మెల్యే, కడప ఎంపీ అభ్యర్థులు బీటెక్ రవి, భూపేష్ రెడ్డి లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు పరుస్తామని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా టీడీపీ కూటమి మ్యానిఫెస్టో రూపొందించడం జరిగిందని ఇది ప్రజల మ్యానిఫెస్టో అని ఆయన అన్నారు. కరపత్రాలలో పొందుపరిచిన మ్యానిఫెస్టో వివరాలను వారికి వివరించి రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి టీడీపీ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటి కళాశాలలోలో ఫేర్ వెల్ డే సంబరాలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక రూరల్ పరిధిలో సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజి వందు శుక్రవారము బి.టెక్ డిప్లొమా ఫైనలి యర్ విద్యార్థులకు జూనియర్స్ ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించి నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండు రంగన్ రవి తెలిపారు. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బి .టెక్ కోర్స్ తర్వాత ఉన్నత స్థాయి ఉద్యోగాలో స్థిరపడే తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలని, డిప్లొమా విద్యార్థులతో మాట్లాడుత్తూ బి .టెక్‌లో జాయిన్ అయి ఉత్తమ ఫలితాలతో కోర్స్ పూర్తి చేసుకోవాలని అన్నారు. ఫైనలియరీ విద్యార్థులు మాట్లాడుమా తమకు ఉత్తమ విద్యను అందించిన అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు సీనియరు, జూవియన్లతో తమ అనుభూతులు పాలు పంచుకోని కేకలు కటచేసి నృత్యాలు, పాటలతో సంతోషాన్ని వ్యక్తపరచారు. ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమారొరెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి విద్యార్థులకు ఫేర్ వెల్ డే శుభాకాంక్షలు ఆ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వరరెడ్డి పాలోన్నారు.

# కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులకు అండగా వుంటా

## టీడీపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులకు అండ గా వుంటానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణం లోని కూరగా యల మార్కెట్ నందు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మార్కెట్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూసి, వ్యాపారులకు ప్రయోజనం కలిగేలా చూస్తామని వివరిం చారు. వ్యాపారులు సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థు లను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, కామిశెట్టి బాబు, మార్కెట్ వ్యాపారస్తులు, పాల్గొన్నారు.

# మదనపల్లెలో వైకాపా హ్యాట్రిక్ ఖాయం

## కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గంలో వైయస్సార్సీపి హ్యాట్రిక్ విజయం ఖాయమని, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు లాంఛనమేనని కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాం జులు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దండు రామాంజులు నివాసానికి నిస్సార్ అహ్మద్ వెళ్లారు. ఇందులో భాగంగా వారి కుటుంబ సభ్యులు మంగళహారతులు, పూల మాలలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దండు రామాంజులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే వైకాపా విజయానికి సోపానాలన్నారు. రాష్ట్రం అనేక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియా డారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. మెడికల్ కళాశాల, బి.టి. కళాశాలకు యూనివర్సిటీ హోదా, తిరుపతి - మదనపల్లి నాలుగు వరుసల రహదారి ఆయన చొరవేనన్నారు. ఇక ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడని, ఒక అధికారిగా గ్రామీణ ప్రాంతాలలోని పలు అంశా లపై మంచి పట్టు ఉందన్నారు. కావున మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వీరిద్దరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తొగట కార్పొరేషన్ డైరెక్టర్ శీలం రమణమ్మ రమేష్,జేసిఎస్ ఇంచార్జ్ అనంత మునిశేఖర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవ రెడ్డి, 35వ వార్డు కౌన్సిలర్ ఎస్.వి.రమణ,పి.సిల్లార్ ఖాన్,యువనాయకులు హర్షవర్ధన్ రెడ్డి, వై.బయ్యా రెడ్డి పాల్గొన్నారు.

# వైకాపాను గెలిపిద్దాం... జగనన్న రుణం తీర్చుకుందాం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మే 13 జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకుందామని ప్రజలకు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపు నిచ్చారు. శుక్రవారం వైఎస్ ఆర్సిపి శ్రేణులతో కలిసి కురవంక పంచాయతీలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో రాష్ట్ర ప్రజలందరికీ సీఎం జగన్మోహన్ రెడ్డి అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. అదే సమయంలో ప్రతి పక్ష నాయకులు హైదరాబాదులో విలాసవంతమైన జీవితం గడిపి,ఇప్పుడు మళ్లీ వచ్చి ఓట్లు అడుగుతున్నారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారం కోసం చంద్రబాబు నాయుడు ఎన్ని అడ్డదారులైన తొక్కుతా రని, జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మంచి చేయడం కోసం ఎంత వరకైనా వెళ్తారని స్పష్టం చేశారు. తన మేనిఫెస్టోలో చేయగలిగే అంశాలని జగన్మోహన్ రెడ్డి పొందుపరిచారన్నారు. చంద్రబాబు నాయుడు అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. దీనిని దృష్టిలో ఉంచు కొని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదును గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ప్రచారంలో యువ నాయ కులు పునీత్, ఇమ్రాన్, నవీన్, కుమార్, కైఫ్ మోహన్, వాటర్ కుమార్, సాయి, వేమ నారాయణ పాల్గొన్నారు.

# జగనన్నను రెండవ సారి ఆశీర్వదించండి



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని రాజుపాలెం గ్రామంలో శుక్రవారం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి,బద్వేల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుధాలు రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలమంది కార్యకర్తలు పాల్గొని భారీ గజమాలతో సత్కరించారు. మహిళలు అడుగడుగున నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ అభివృద్ధి అందించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. కరోనా కష్టకాలంలో 25 వేల కోట్లతో ప్రజలకు వైద్యాన్ని అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కే అన్నారు. చంద్రబాబు అమలు చేయలేని హామీలు చెప్పి ప్రజలను మోసగిస్తున్నాడని ఆ మాటలు ఎవరు నమ్మకూడదన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను 99 శాతం అమలు అమలు చేశాడన్నారు. చంద్రబాబు మాటలు విని వారికి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు ఆగిపోవడం ఖాయమన్నారు. జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేస్తే సంక్షేమ అభివృద్ధి కొనసాగుతుందన్నారు. కలసపాడు మండలంలో రైతులకు నీటి సౌకర్యం కల్పించేందుకు ఎంపీ అవినాష్ రెడ్డి సౌజన్యంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి సౌకర్యం కల్పించామన్నారు. మే 13న ఎమ్మెల్యే అభ్యర్థి సుధ, ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏ వన్ కాంట్రాక్టర్ పోకల మల్లికార్జున రెడ్డి, స్టేట్ టూరిజం డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, నియోజవర్గ పరిశీలకుడు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు యువకులు వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిథున్ రెడ్డి, నిస్సార్ అహ్మద్‌ను గెలిపించండి: ఎంపీపీ



రామసముద్రం మేజర్ న్యూస్: రామసముద్రం మండలం రామ సముద్రం పంచాయతీ దిగువ పేటలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ కి ఎంపీ మిథున్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఎంపీపీ కుసుమకుమారి సచివాలయ కన్వీనర్ భాస్కర్, పాలా బత్తుని సుబ్రహ్మణ్యం కోరారు. కార్యక్రమంలో రామసముద్రం ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కుసుమకుమారి, సచివాలయ కన్వీనర్ భాస్కర్ పాలాబత్తుల సుబ్రహ్మణ్యం ఉత్తవల్లి సిరాజ్ భాష, మెకానిక్ వెంకటేష్, బాబా, రహమతుల్లా, సోమ శేఖర్, మైనార్టీ మహిళలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జెసిరెడ్డి ప్రచారంతో పసుపుమయమైన వీధులు...

మొదటిపేజీ తరువాయి

ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు భర్తీ తోపాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. తంబళ్లపల్లె కు హంద్రీనీవా ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందించి హార్టికల్చర్, సిరికల్చర్ పంటలను ప్రోత్సహించి వారికి సబ్సిడీతో పరికరాలు అందజేస్తామన్నారు.తంబళ్లపల్లెలో పరిశ్రమల ఏర్పాటుతో పాటు ప్రతి ఒక్కరికి జీవనోపాధి కల్పించడమే ధ్యేయంగా ఎంచుకున్నట్లు తెలిపారు.గత ఐదేళ్లుగా ఎమ్మెల్యే అభివృద్ధి చేసింది శూన్యమని తంబళ్లపల్లెను అన్ని రకాలుగా నిలువు దోపిడీ చేశారని విమర్శించారు. పూర్తిగా వెనుకబడిన తంబళ్లపల్లె ను అభివృద్ధి చేయకపోగా దౌర్జన్యాలు, అరాచకాలు, నిరుపేదల భూముల ఆక్రమణ, మైనింగ్, ఇసుక, మద్యం మాఫియాతో అడ్డగోలుగా దోచుకున్నట్లు తెలిపారు.తంబళ్లపల్లెలో అశాంతి నెలకొని ప్రజలు భయభ్రాంతులతో బతికే స్థితికి దిగదార్చారని ప్రశాంతమైన తంబళ్లపల్లె నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవనంతోపాటు అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నన్ను సైకిల్ గుర్తుపై రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, నియోజకవర్గ ఎన్నికల ప్రచార కర్త పూల నాగరాజు, ప్రచార సమన్వయకర్త సీడ్ మల్లికార్జునాయుడు, మండల కన్వీనర్ పాలగిరి సిద్ద, రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగ రాజు,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చెన్న కృష్ణ,టిడిపి జనసేన బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### రిటర్నింగ్ అధికారి వెంకటేష్



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టు దిట్టమైన బందోబస్తు మధ్య పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని మీడియా సమావేశంలో రిటర్నింగ్ అధికారి వెంకటేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మీడియా సమావేశములలో ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలు 119 ,అత్యంత సమస్యాత్మక గ్రామాలు 05 వాటిలో రాచకుంటపల్లి (169), అలవలపాడు (203),అలవలపాడు (204), కుమార కాల్వ (267), ఎర్ర బొమ్మనపల్లి (269) ఉన్నాయని తెలిపారు. మొత్తం 301 పోలింగ్ బూతులు ఉన్నాయని వీటిలో 120 పోలింగ్ బూతుల్లో వెబ్ టెలికాస్ట్ చేయడం జరుగుతుందని, 181 పోలింగ్ బూతులలో వీడియో తీయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సామాగ్రి స్థానిక జేఎన్టీయూ కళాశాలలో ఉన్నాయన్నారు. ఈవీఎం లలో ఏదైనా సమస్య సమస్య వస్తే వాటిని పర్యవేక్షించడానికి 32 సెక్టార్ అధికారుల ను నియమించడం జరిగిందన్నారు. స్వేచ్ఛగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## సంక్షేమ ప్రధాతను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం : పి. రవీంద్రనాథ్ రెడ్డి



చెన్నూరు మేజర్‌న్యూస్ : సంక్షేమ ప్రధాతను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని కమలాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు.మండలంలోని చెన్నూరు తూర్పు హరిజనవాడ, కొండపేట గ్రామాలలో సుమారు 100 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా అయన వైసీపీ పార్టీ కండువాలు వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. జరగబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలనీ అలాగే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీగా మమల్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి,మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,ఎంపిపి వీర్ల సురేష్ యాదవ్, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి,తుంగ చంద్రయాదవ్, నాగిరెడ్డి, అబ్దుల్ రబ్,అన్వర్ బాషా, వారిష్,హస్రత్,రాజేష్,చౌదయ్య,వెంకట సుబ్బయ్య, పుల్లయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకురాలి పై మున్సిపల్ చైర్మన్ దాడి

మొదటిపేజీ తరువాయి




టిడిపికి ప్రచారం చేస్తున్నావని, ప్రచారం ఆపకపోతే చంపివేస్తామని బెదిరించి నాపై, నా కుటుంబ సభ్యులపై దాడులు చేసి గాయ పరచినట్లు ఆమె తెలిపారు. అంతే కాకుండా ఒక ముస్లిం మహిళ అని చూడకుండా నానా దుర్భాష లాడుతూ ఎన్నికలు జరిగే లోపు నీన్ను లేపేస్తామని బెదిరించినట్లు ఆమె తెలిపారు. అంతే కాకుండా ఇంట్లో ఉన్న చిన్న పిల్లలు ఆప్సానా, ఐరా, నా అల్లుడు ఖాజా, మరో మహిళ షాహీనాను కొట్టినట్లు ఆమె తెలిపారు. ఈ సంఘటనపై రాయచోటి అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. అదే విధంగా మా కుటుంబానికి ప్రాణ హానీ ఉందని మా కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరినట్లు ఆమె తెలిపారు. అనంతరం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష మాట్లాడుతూ టిడిపి పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుంటే చూసి ఓర్వలేక వైసీపీ గుండాలు ప్రతి వీధిలో గొడవలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని తెలిపారు. టిడిపి నాయకురాలు నసీబ్ జాన్ ను వైసిపి చైర్మన్, కౌన్సిలర్, అల్లరి మూకలతో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి దాడులు చేయించడం చాలా బాధకరమన్నారు. ముస్లిం మహిళ అని చూడకుండా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఈ విధంగా దౌర్జన్యాలు చేయిస్తే సమాజం ఎక్కడికి వెళుతుందని ఆయన ప్రశ్నించారు. వైసిపి నాయకులు దాడులు చేస్తే మీము కూడా దాడులు చేసే శక్తి ఉందని, మా టిడిపి అభ్యర్థి రాముడు మాకు సహనంగా ఉండి ప్రశాం తంగా ఎన్నికలు జరుపు కుందామని తెలిపినట్లు ఆయన తెలిపారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే ఖబడ్దార్ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అని హెచ్చరించారు.

**దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి**

టిడిపి నాయకురాలు నసీబ్ జాన్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, మాజీ ఎమ్మెల్యే తనయుడు రాహుల్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ, మైనార్టీ నాయకులు రాజు, ఫయాజ్, షంషీర్ ఖాన్, సగీరులు అర్బన్ సి ఐ సుధాకర్ రెడ్డికి విన్నవించారు. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని ఎల్లవేళలా మీకు అందుబాటులోఉంటానని చెప్పినట్లు తెలిసింది.

**కేసు నమోదు: అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి**

టిడిపి నాయకురాలు నసీబ్ జాన్, ఆమె కుటుంబ సభ్యులపై దాడి జరిగిన సంఘటనపై ఫిర్యాదు అందిందని అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు. దాడికి పాలపడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 140 స్థానాల్లో తెలుగుదేశం అధికారంలోకి వస్తుంది



రామాపురం మేజర్ న్యూస్ : ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 140 స్థానాలు విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డిలు అన్నారు. మండలంలోని నల్లగుట్ట పల్లి గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయనకు గ్రామంలో మహిళలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి లను ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్స్ కు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనుల చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కూలీలతో తెలుగు దేశం పార్టీ ప్రవేశ పెట్టిన సూపర్6 పథకాలను వారికి వివరించారు. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే మనం అందరం కష్టపడి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన ఉపాధి కూలీలను కోరారు. టీడీపీ అభ్యర్థి రామ్ ప్రసాద్ రెడ్డి సైకిల్ గుర్తుకు రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు అనంతరం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ రాయచోటిలో టిడిపి పార్టీ 20000 మెజార్టీతో రాంప్రసాద్ రెడ్డి గెలుపొందుతారని అలాగే ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్‌రెడ్డి కూడా భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్రజలు తెలుగుదేశం పైన ముగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ నాయకుడు ఎస్ మహబూబ్ బాషా. రమణ యాదవ్. అన్నయ్య .ధనుంజయ కదిరప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జనసేన అభ్యర్థి శ్రీధర్ గెలుపే లక్ష్యం ముక్కా వరలక్ష్మి

చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ముక్కారూపానంద రెడ్డి భార్య ముక్కా వరలక్ష్మి చిట్వేలి లో భారీ కార్యకర్తల నడుమ వేలాది మంది ప్రజల మధ్య ర్యాలీ జరగడం జరిగింది ఈ ర్యాలీకి భారీ సంఖ్యలో టిడిపి కార్యకర్తలు జనసేన కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు వరలక్ష్మీ మాట్లాడుతూ కచ్చితంగా 13వ తేదీ ఉదయం పోలింగ్ బూత్ కి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ కు గ్లాస్గుర్తుపైన ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపట్టిన ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు విజయం సాధించడం జరుగుతుందని ఆ స్థాయిలో పార్టీ కార్యకర్తలు కష్టపడుతూ ఉన్నారని కార్యకర్తల కృషి ఫలితంగా భారీ విజయం నమోదవుతుందని ఆమె తెలియజేశారు రాజకీయాలలో అపార అనుభవం కలిగిన నాయకులు పార్టీలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని అలాగే ముక్కా రూపానంద రెడ్డి గారికి రాజకీయ అవసరం లేదని ప్రజాసేవ ఎక్కువ చేసే వాడని ఇంకా ప్రజాసేవ చేయాలి అంటే కచ్చితంగా రాజకీయాల్లోకి వస్తే చేయవచ్చని ఆలోచనతో వచ్చాడని కాబట్టి ప్రతి ఒక్కరూ ఆయన బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఆమె కోరారు ఉదయం గ్రామంలో విస్తృతంగా గడపగడపకు వెళ్లి ప్రచారం చేయడం జరిగింది అక్కడనుండి అద్భుతమైన అపూర్వ స్వాగతం లభిస్తూ కార్యక్రమం ముందుకు కదిలింది ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేకే రాజు గుంట సర్పంచ్ నరసింహరాజుగుంట ఎంపీటీసీ నాగార్జున కాకర్ల సుబ్బరాయుడు కాకర్ల నాగార్జున బిజెపి నాయకులు సుబ్బరాయుడు వెంకటరెడ్డి బాపూజీ జనసేన నాయకులు నరసింహ భారీ స్థాయిలో కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఎన్నికలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### బద్వేల్ రూరల్ సిఐ విక్రమ్ సింహ



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం బద్వేల్ రూరల్ సిఐ విక్రమ్ సింహ, అట్లూరు ఎస్సై కెసి రాజు లు వివిధ పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ విక్రమ్ సింహ మాట్లాడుతూ సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, దౌర్జన్యాలకు పోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ కు విఘాతం కలిగిస్తే ఎవరిని కూడా ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అనంతరం కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు కుంభగిరి గ్రామపంచాయతీలోని ఎస్ వెంకటాపురం, అట్లూరు క్రాస్ రోడ్, చౌటపల్లి, కుంభగిరి గ్రామాలలో సీఐ విక్రమ్ సింహ, ఎస్సై కెసిరాజు, ఆధ్వర్యం లో పోలీస్ కవాతు, అనంతరం గ్రామ సభ నిర్వహించారు. మండలంలో ఎక్కడైనా కూడా అవాంఛనీయ సంఘటనలు జరిగినా కూడా పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

# అన్నమాచార్యలో నేషనల్ టెక్నాలజీ డే



రాజంపేట, మేజర్‌న్యూస్ : బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆధునిక సాంకేతిక రంగంలోని విప్లవాత్మకమైన విజయాలను సాధించిన నేపథ్యంలో నేషనల్ టెక్నాలజీ డేను టచ్ స్టోన్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్విహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టచ్ స్టోన్ విభాగం వారు ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టేయినబుల్ ఫ్యూచర్ అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. బిటెక్ తృతీయ సంవత్సరం ఏఐడీఎస్ చదువుతున్న పి సుజిత మొదటి బహుమతి సాధించగా, ద్వితీయ బహుమతి బిటెక్ తృతీయ సంవత్సరం ఏఐడీఎస్ వి స్వాతీ ద్వితీయ బహుమతి, బిటెక్ సిఎస్ఈ మొదటి సంవత్సరం చదువుతున్న వి. శ్రీనిధి ప్రియ, తృతీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు. అనంతరం కళాశాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి వక్తృత్ల పోటీలలో పాల్గొనడం వలన తమ లోని సృజనాత్మకతను వెలికి తీయవచ్చున్నారు. తదుపరి కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికోసం తమ కళాశాలలో అన్ని మౌళిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు వాటిన్నింటినీ సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌అండ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ బి బాలనాగేంద్ర ప్రసాద్, టచ్‌స్టోన్ ఇన్‌చార్జ్ పి.విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# 1వ వార్డులో 30 కుటుంబాలు టిడిపిలో చేరిక



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక మున్సిపల్ పరిధిలోని బొల్లవరం 1వవార్డు దళిత కాలనీ నందు 30కుటుంబాలు శుక్రవారం వైసిపి నుండి తెలుగుదేశంపార్టీలో చేరారు. తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కండువలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. వార్డు నాయకులు యనమల రామసుబ్బారెడ్డి, యనమల సుబ్బిరెడ్డి, మాజీ కౌన్సిలర్ రమణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పందిటి నరేష్ శాస్త్రి శ్రీకాంత్ కార్తీక్ అఖిల్ మహేష్ శ్రావణ్ పోతురాజు శేఖర్ సంపత్ మంచాల జయరాజ్ వారితో పాటు 30కుటుంబాలు తెలుగుదేశంపార్టీలో చేరారు. మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి వార్డు నాయకులు గూడామల్లి పాల్గొన్నారు.

# నాకు కడప ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించండి

## ఎంపీ అభ్యర్థి కాకర్ల షణ్ముఖ రెడ్డి



ప్రొద్దుటరు మేజర్‌న్యూస్ : కడప తనకు కడప ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని స్వతంత్ర ఎంపీ అభ్యర్థి కాకర్ల షణ్ముఖ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తనను ఎంపీగా గెలిపిస్తే కడప పార్లమెంటు పరిధిలోని 7 నియోజకవర్గాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు, చెట్లు నాటించడం, అక్షరాస్యత శాతం పెంచడం, బడుగు, బలహీన వర్గాల కోసం వసతి హాస్టల్స్, ప్రవేట్ విద్యా సంస్థల్లో ఫీజులు అందుబాటులోకి తీసుకురావడం, పరిశ్రమలు వచ్చేలా కార్య చరణ రూపకల్పన, మహిళలకు స్వయం ఉపాధి కోసం నిరంతర వృత్తి విద్యా శిక్షణ, రైతులకు పూర్తి డ్రిప్ సబ్సిడీ వచ్చేలా కృషి, డిజిటల్ లైబ్రరీ, పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన సంక్షేమం అందేలా చూడటం, కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయించడం లక్ష్యమని వివరించారు. కావున మిరపకాయ గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

# ట్రాక్టర్ బోల్తా పడి యజమాని దుర్మరణం



నిమ్మనపల్లె మేజర్‌న్యూస్: మదనపల్లె నియోజకవర్గంలోని నిమ్మనపల్లి వద్ద ట్రాక్టర్ బోల్తా పడి యజమాని దుర్మరణం పాలైన విషాదకర సంఘటన శుక్రవారం వేకువజామున చోటుచేసుకుంది. ఘటనపై నిమ్మనపల్లి ఎస్సై లోకేష్ రెడ్డి కథనం మేరకు.. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం, పొదలపల్లెకు చెందిన వెంకట ముని (45) వాల్మీకిపురంలో ఉన్న తన అత్తగారికి పాడి ఆవుల కోసం వరిగడ్డి లోడు వేసుకుని రాత్రి అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని, వాల్మీకి పురానికి వచ్చాడు. గడ్డి అన్లోడ్ చేసి వేకుజామున తిరిగి స్వగ్రామానికి ట్రాక్టర్లో వెంకట ముని బయలుదేరాడు. ట్రాక్టర్ మార్గమధ్యంలోని నిమ్మనపల్లి మండలం చింతపర్తి వారిపల్లె వద్ద ఉన్న ప్రభుత్వ స్కూల్ మలుపు వద్ద ట్రాక్టర్ వేగంగా వెళ్లడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కిందపడి వెంకట ముని అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఘటన సమాచారం అందుకున్న నిమ్మనపల్లె ఎస్ఐ లోకేష్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబునాయుడు తోనే సాధ్యం

## ఉజ్వల భవితకు బాబును మళ్ళీ రప్పిద్దాం



సిద్దవటం,మేజర్ న్యూస్ : ప్రజల ఉజ్వల భవిత కోసం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును మళ్లీ రప్పిద్దామని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు దారపునేని రాజేష్ నాయుడు (రాజా) అన్నారు .ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వెలుగుపల్లి, జంగాలపల్లి ఎస్‌టి కాలనీలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ, ఇంటింటికి తిరుగుతూ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ, నమూనా ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి పాఠశాలకు వెళ్లే ప్రతి పిల్లవాడికి ఏడాదికి రూ.15 వేలు రైతులకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం మహిళలకు నెలకు రూ.1500 రూపాయలు కుటుంబానికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ పథకాలు అందాలంటే,కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటమ్మ శ్రీకాంత్ రెడ్డి,అయ్యప్ప నాయుడు, మహేష్ నాయుడు (కవ్వ ) వేలూరు శ్రీనివాసులు, గంగయ్య యాదవ్ , పెంచల యాదవ్, సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు ఎన్డీఏ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆద్యాత్మిక జీవనమే ఆనంద మయం

## యుక్త వయస్సులో ఏదైనా సాధ్యమే
## పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ యేసు వరప్రసాద్



కడప కల్చరల్ మేజర్‌న్యూస్ : ఆద్యాత్మిక జీవనమే ఆనందమ యమని , యుక్త వయస్సులో ఏదైనా సాధ్యమేనని పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ ఏసు వరప్రసా ద్,కడప మేత్రాసన కోశాధికారి ఫాదర్ పెండ్లి కట్ల దేవదాసు అన్నారు. శుక్రవారం నగర శివార్లలో ఉన్న రామాంజ నేయ పురం పాస్టరల్ సెంటర్ లో కడప డీన్ పరిధి లోని కథోళిక యువతీ యువకులకు వివాహ వ్యవస్థ పై తర్ఫీదు శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి వారు మాట్లాడారు అన్ని విషయాల్లో వివాహం ఘనమైందని చెప్పారు దేవుడు జతచేసిను జంటను మనుషులు వేరు చేయడం దేవునికి విరుద్ధమని పరోక్షంగా వారు విడాకులు తీసుకున్న వారి జీవితాల గురించి ప్రస్తావించారు. పెళ్లి కంటే ముందు ప్రేమ కన్నా పెళ్లి తర్వాత దంపతులిద్దరూ కలిసి ఒకర్నొకరు పరస్పరం అర్థం చేసుకొని జీవించడమే నిజమైన ప్రేమ అన్నారు పెద్దలు చేసిన పెళ్లిలో ఎంతో పవిత్ర ఘనత ఉంటుందని చెప్పారు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే సమయాన్ని వృదా చేయకూడదని చెప్పారు. యుక్త వయసు నుంచే కష్టపడి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు నేటి నుంచే శ్రమించి ఒక లక్ష్యంతో చదవి ఉన్నత శిఖరం చేరేంతవరకు అలుపెరగని కృషి చేయాలని హితవు పలికారు. ఈ శిక్షణా తరగతుల్లో జనరల్ డాక్టర్ సురేష్,ప్రభుత్వ సర్వజన (రిమ్స్) చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ కరుణాకర్, ఫాదర్ సుధాకర్ లు మాట్లాడారు క్రైస్తవ దంపతులు ఇతరులకు ఆదర్శంగా ఉండాలని చెప్పారు భవిష్యత్తు, వివాహ జీవితంపై అవగాహన ఆట పాట సంస్కృతిక కార్యక్రమాలతో సదస్సునునిర్వహించారు జీవితంలో ఎక్కడ స్థిరపడాలనో నువ్వు ఇప్పుడే నిర్ణయించుకో వాలని దానిని సాధించేంతవరకు అలుపెరగక శ్రమించాలని వారు సూచించారు. ఇందులో మాసాపేట విచారణ గురువు రెవ ఫాదర్ గుడిమె దేవ సహాయం,డాక్టర్ భార్గవ్ ఉపదేశి ప్రభాకర్, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో ఉన్న ప్రైవేటు హాస్పిటల్స్ ను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కె. నాగరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్, బాలాంజనేయులు పట్టణంలోని దినేష్ మెడికల్ సెంటర్ మరియు రాజా రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను తనిఖీ చేశారు, ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రతి ప్రైవేటు హాస్పిటల్ ఏపీఎంసీ యాక్టు ప్రకారము రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని, ఫైర్ సేఫ్టీ మెజర్స్ ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని అప్పుడప్పుడు మాక్ డ్రిల్ చేయాలని కోరారు. హాస్పిటల్ నందు జరిగిన డెలివరీసు, జననాలు, ఓపి సర్వీసులను పరిశీలించారు. ఆసుపత్రి నందు సి సెక్షన్ డెలివరీస్ ఎక్కువ జరగకుండా చూడాలని, టైం కు జననాలు ఆన్లైన్లో పొందుపరిచి మున్సిపాలిటీలో రిపోర్ట్స్ సమర్పించాలని కోరారు, టైము ప్రకారము హాస్పిటల్స్ ను రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ కాజా మొయినుద్దీన్, స్టాటిస్టికల్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, డిప్యూటీ డెమో రమణమ్మ, ఏపీఎంఓ. వెంకటరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేష్ పాల్గొన్నారు.

# పి. బొమ్మేపల్లిలో గాలి వాన బీభత్సం

## గాలికి లేచిపోయిన రేకుల షెడ్డు - అంధకారంలో గ్రామం



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : కడప జిల్లా జమ్మలమడుగు నియోజవర్గం జమ్మలమడుగు మండలంలోని పి బొమ్మేపల్లి గ్రామంలో గురువారం రాత్రి గాలి వాన బీభత్సం సృష్టించింది. వివరాల్లోకి వెళితే గునకొనపల్లి లక్ష్మీదేవి వైఫ్ ఆఫ్ చౌరెడ్డి అనే మహిళ ఇల్లు గతంలో రేకులతో నిర్మించుకొని ఉండేది. గురువారం రాత్రి గాలి బీభత్సానికి ఇంటి పైకప్పు మొత్తం లేచిపోయి ఇల్లు, మేడలు దాటు కొని అర్ద కిలోమీటర్ దూరంలో పడిపోయాయి. అదృష్టవశాత్తు ఇంట్లో ఉన్న గునకనపల్లి లక్ష్మీదేవి ఆమె మనవడు గాలి శబ్దానికి భయపడి వారి పక్క ఇంటికి వెళ్ళిపోతూ ఉండగానే ఇంటి పై కప్పు రేకులు కళ్ళముందే గాలికి లేచిపోతూ కనబడుతున్నా ఏమి చేయలేని నిస్సహాయత స్థితిలో ఉన్నారు. ఇంట్లో ఫ్యాను రేకులతో పాటు గాలికి కొట్టుకుపోయింది. టివి వర్షంతో దెబ్బతింది. నిత్యవసర వస్తువులు తడిసిపోయాయి. బియ్యం మూట తడిసిపోయింది. కర్రు రఘునాథ రెడ్డి వీధిలో కర్రు పెద్ద బాలిరెడ్డి ఇంటి వద్ద ఉన్న కరెంటు స్తంభం లైన్ తెగిపోయింది. గుణకన పల్లి ప్రతాప్ రెడ్డి ఇంటి వద్ద కరెంట్ లైన్స్ పెనవేసుకున్నాయి. దీనితో కరెంటు లైన్ తెగిపోయి గ్రామం మొత్తం రాత్రి మొత్తం విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారంలో గ్రామం మొత్తం ఉండిపోయింది. అంతేకాక ఉప్పలూరి వెంకటరామిరెడ్డి బోధ కొట్టం గోడ గాలి ఉరుములకు నేల కొరిగాయి. వాటితో పాటు బొమ్మేపల్లి పంచాయితీ లోని ఒంటిమిద్దె గ్రామంలో హరిజన వాడకు చెందిన చింతాకు నడిపి సుబ్బారాయుడు ఇంటిమీద వేప చెట్టు విరిగిపడింది. జి. లక్ష్మీదేవి వివరణ ఇస్తూ దాదాపు రెండు లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో ప్రతులు దహనం

## టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: జగన్ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం అత్యంత ప్రమాదకరమని,ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అని ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం పొద్దుటూరు మండలం రేగల్లపల్లె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం అమలు జీవో కాపీలను దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలో ఇప్పటి వరకూ బిజేపీ రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ లాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలు చేయలేదని అన్నారు. ఈ చట్టం చేయడానికి జగన్ రెడ్డి ఎందుకు తొందర పడ్డాడు? ప్రజల భూములు కబ్జా చేసేందేకే జగన్ రెడ్డి ప్రభుత్వం లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చిందని ద్వజమెత్తారు. ఆస్తులకు మనం యజమానులుగా ఉండాలంటే వైకాపా ప్రభుత్వాన్ని, జగన్ ను ఓడించాలని పిలుపునిచ్చారు.మన భూములకు రక్షణ ఉండాలంటే తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి, చంద్రన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి భూ కబ్జాలు, ఇసుక దందాలు, పేకాట దందాలు, చేయడంలో ఆరితేరాడని ఎన్నికల్లో చిత్తుచిత్తుగా



ఓడించాలని వరదరాజులు రెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్ర కార్యదర్శి పార్టీ పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి లీగల్ అడ్వైసర్ మార్తల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరదయ్యగారి పల్లిలో ఆకేపాటి ఇంటింటి ప్రచారం

రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేట మండలం వరదయ్య గారి పల్లి గ్రామపంచాయతీలోని వరదయ్యగారిపల్లి, వడ్డేపల్లి, వెంకటంపల్లి హరిజనవాడ, అరుంధతివాడ తదితర గ్రామాలలో శుక్రవారం వైసిపి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా పరిపాలందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని మే 13 జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వరదయ్యగలపల్లి ఎంపీటీసీ నాగార్జున నాయుడు, స్థానిక నాయకుడు రోశ య్య నాయుడు, సోమయ్య నాయుడు, నరసింహులు, మరియు పార్టీ నాయ కులు బొల్లినేని రామ్మోహన్ నాయుడు దాసరి పెంచలయ్య వెంకటరామ నాయుడు, కో అతి



రాల ఆలయ మాజీ చైర్మన్ శివయ్య, కేటి మైన్స్ కోటేశ్వ రరావు, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, నాగేశ్వర్ నాయుడు, బ్రాహ్మణపల్లి సర్పంచ్ మౌలా, రమణ, తదితరులు ఉన్నారు.

# ప్రచారమూ...ప్రతాపమూ...

మొదటిపేజీ తరువాయి

మొత్తానికి పుల్లంపేట మండల కేంద్రంలో సూపర్ సక్సెస్ కావాల్సిన కార్యక్రమం అట్టర్ ఫ్లాప్ అయిందని పలువురు విమర్శిస్తున్నారు. మరి చూడాలి పోలింగ్ సమయానికి ఈ అసంతృప్తి చల్లారుతుందో లేక కూటమి కొంపముంచనుందో వేచి చూడాలి. మొత్తానికి పుల్లంపేట మండల కేంద్రంలో కూటమి నాయకుల మధ్య విభేదాలు బయటపడడం వైసీపీకి కలిసి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# బీటెక్ రవి గెలుపు కాంక్షిస్తూ అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) గెలుపును కాంక్షిస్తూ టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు రాగిపేట అమీర్ బాషా మరియు పులివెందుల టీడీపీ నాయకులు శుక్రవారం పులివెందుల పట్టణంలోని శ్రీ అంకాళమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ పార్టీ అధికారంలోకి రావాలని ప్రత్యేకించి టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అఖండ మెజారిటీతో గెలుపొందాలని అంకాలమ్మ తల్లి చల్లని ఆశీస్సులు ఆయనపై మెండుగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు.

# ఉక్కు ఫ్యాక్టరీ కాంగ్రెస్ తోనే సాధ్యం

## ఏపీ పీసీసీ అధ్యక్షులు షర్మిలారెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : నియోజవర్గంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని ఏపీపీ పిసి అధ్యక్షులు షర్మిలారెడ్డి అన్నారు శుక్రవారం కడప పార్లమెంట్ పరిధిలోగల జమ్మలమడుగు నియోజకవర్గంలో మైలవరం మండలం మండలంలో మైలవరం, వేపరాల, దొమ్మర నంద్యాల, మోరగుడి గ్రామాలలో శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి పర్యటన జరిగింది. ఈ పర్యటనలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొన్నారు. వై.ఎస్. షర్మిల రెడ్డి గెలుపుకు భరోసా ఇచ్చిన ప్రజలు అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో సేవ చేశారని ఆ సేవ చేయడానికి ఆయన అడుగుజాడల్లో నేను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ప్రజలకు సేవ చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జమ్మల మడుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాముల బ్రహ్మానంద రెడ్డి, ఇన్‌చార్జ్ పాశర్ల ప్రసాద్, వెంకటస్వామి, ప్రకాశం, సుబ్బారావు, సిపిఎం పార్టీ దాసరి విజయ్‌లు పాల్గొన్నారు.

# మిట్స్ బృందానికి బెస్ట్ పేపర్ ప్రజెంటేషన్ అవార్డు

## ప్రశంసించిన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి

కురబలకోట,మేజర్‌న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము విద్యార్థులు మరియు అధ్యాపకులు తమిళనాడు రాష్ట్రంలోని మెట్టాలలో గల లయోలా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ నందు జరిగిన అంతర్జాతీయ కాన్ఫరెన్సులో ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఎంబ్రేసింగ్ ది డిజిటల్ హారిజన్ : పయనీరింగ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్ట్రాటజీస్ ఫర్ ఎ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఫ్యూచర్ (ఈడీహెచ్ 2024)లో పర్యవేక్షించబడిన మరియు పర్యవేక్షించబడని మెషిన్ లెర్నింగ్ ఉపయోగించి మధుమేహం అంచనా అను అంశంపై చేసిన పరిశోధనను వివరించినందుకుగాను ఉత్తమ పేపర్ అవార్డును అసిస్టెంట్ ప్రొఫెసర్స్ శాయిజ్ అహ్మద్,ఉష మరియు కుమార్లకు అవార్డు లభించిందన్నారు.అంతే కాకుండా సుమారు 24 మంది విద్యార్థులు వివిధ పరిశోధనలతో ప్రతిభ కనపరిచినట్లు ఆయన అన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరియు అధ్యాపకులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ విభాగాధిపతి డాక్టర్ కల్పనా అభినందనలు తెలియజేశారు.